DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, నవంబర్ 16, 2025

## గిరిజన, ఎస్సీ వెల్ఫేర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



- మౌలిక వసతులు, వైద్య శిబిరాలకు నిధుల హామీ
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- భద్రాచలంలో ఐటీడీఏ సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు

12 లో



# కడుపు నిండా విషం

కల్తీ ఆహారంతో కష్టాలు

- అనారోగ్య పాలవుతున్న చిన్నారులు
- ఏజెన్సీల్లో కల్తీ ఫుడ్ పై కొరవడిన పర్యవేక్షణ
- విచ్చలవిడిగా నాణ్యతలేని ఆహార పదార్థాల అమ్మకాలు
- పేరుకే క్వాలిటి ఫుడ్స్ అమ్మేదంతా క్వాలిటీ లెస్
- పట్టణాలకే పరిమితమైన తనిఖీలు
- అధిక సంఖ్యలో కల్తీ ఫుడ్ బారిన పడేది చిన్నారులే
- అక్రమ వ్యాపారులపై లోపించిన అధికారుల నిఘా

మనం తినే ఆహారం నుండి తాగే నీరు వరకు అంత కల్తీ అయిపోయింది,నిత్యం మన బోజనం,మన పిల్లలకు మనం ఇచ్చే పాలు,తినే టిఫిన్ ఇవి అన్నీ కూడా ఆరోగ్యాన్నిచ్చే ఆహారమే అనుకునే రోజులు పోయాయి. ఇప్పుడు మార్కెట్లో దొరికేది ఆహారమా...? లేక కమ్మగా ముసుగేసుకున్న విషమా...? అనేది గుర్తుపట్టడం కూడా కష్టంగా మారింది పెరుగుతున్న డిమాండ్ ల కారణంగా రోజు రోజుకి నాసిరక ఉత్పత్తులు మార్కెట్ లోకి పిల్లలను ఆకర్షించే విధంగా ప్యాక్ చేసి అంటగడుతున్నారు అవి తిని ఎంత మంది పిల్లలు అనారోగ్యానికి గురయ్యారు,ఫుడ్ పాయిజన్ అయ్యి ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారు, తినేది ఆరోగ్యంగా ఉండడానికి అలాంటిది తిని అనారోగ్య పాలవ్వడం అవుతుంది. అత్యాశ వ్యాపార వేత్తలు అవినీతి అధికారులు కలిసి మార్కెట్ మీద పడ్డారు. ఇంకేముంది వ్యాపార రంగంలో కల్తీ ఫుడ్ పరిశ్రమగా ఏర్పడి ఒక పెద్ద మాఫియాగా తయారయింది దీంతో అన్ని పట్టణాలు పల్లెలల్లో కల్తీ ఫుడ్ రాజ్యమేలుతుంది

చర్ల, (డిడి 9 వార్త)

3 లో




11 లో

## ఆర్టీసీ ఉద్యోగులపై మహాలక్ష్మి భారం

- ఆర్టీసీ ఉద్యోగులపై పెరుగుతున్న అధిక పనిభారం
- భద్రాచలం డిపోలో గత పది నెలల్లో 30 మందికి అస్వస్థత
- ఇటీవల ముగ్గురికి గుండెపోటు, ఒకరి మృతి
- అర్ధరాత్రి వరకూ మహిళ ఉద్యోగులకు విధి నిర్వహణ?

## నాణ్యమైన ధాన్యానికే మద్దతు ధర

- మద్దతు ధర దక్కాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- తేమశాతం 17 లోపు ఉండేలా ధాన్యం అరబెట్టాలి
- ఎఫ్ ఏ క్యు నిబంధనలు విధిగా పాటించాలి
- జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్

3 లో

## ఆదీవాసి ప్రజల సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం

అధికారులు సమన్వయంతో పనిచేయాలి
అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్

3 లో



## చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలి

- విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

4 లో





# కడుపు నిండా విషం

## కల్తీ ఆహారంతో కష్టాలు

- అనారోగ్య పాలవుతున్న చిన్నారులు
- ఏజెన్సీల్లో కల్తీ ఫుడ్ పై కొరవడిన పర్యవేక్షణ
- విచ్చలవిడిగా నాణ్యతలేని ఆహార పదార్థాల అమ్మకాలు
- పేరుకే క్వాలిటి ఫుడ్స్ అమ్మేదంతా క్వాలిటీ లెస్
- పట్టణాలకే పరిమితమైన తనిఖీలు
- అధిక సంఖ్యలో కల్తీ ఫుడ్ బారిన పడేది చిన్నారులే
- అక్రమ వ్యాపారులపై లోపించిన అధికారుల నిఘా

**మనం తినే ఆహారం నుండి తాగే నీరు వరకు అంత కల్తీ అయిపోయింది,నిత్యం మన బోజనం,మన పిల్లలకు మనం ఇచ్చే పాలు,తినే టిఫిన్ ఇవి అన్నీ కూడా ఆరోగ్యాన్నిచ్చే ఆహారమే అనుకునే రోజులు పోయాయి. ఇప్పుడు మార్కెట్లో దొరికేది ఆహారమా...? లేక కమ్మగా ముసుగేసుకున్న విషమా...? అనేది గుర్తుపట్టడం కూడా కష్టంగా మారింది పెరుగుతున్న డిమాండ్ ల కారణంగా రోజు రోజుకి నాసిరక ఉత్పత్తులు మార్కెట్ లోకి పిల్లలను ఆకర్షించే విధంగా ప్యాక్ చేసి అంటగడు తున్నారు అవి తిని ఎంత మంది పిల్లలు అనారో గ్యానికి గురయ్యారు,ఫుడ్ పాయిజన్ అయ్యి ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారు, తినేది ఆరోగ్యంగా ఉండడానికి అలాంటిది తిని అనారోగ్య పాలవ్వడం అవుతుంది. అత్యాశ వ్యాపారవేత్తలు అవినీతి అధికారులు కలిసి మార్కెట్ మీద పడ్డారు. ఇంకేముంది వ్యాపార రంగంలో కల్తీ ఫుడ్ పరిశ్రమగా ఏర్పడి ఒక పెద్ద మాఫియాగా తయారయింది దీంతో అన్ని పట్టణాలు పల్లెలల్లో కల్తీ ఫుడ్ రాజ్యమేలుతుంది**

**చర్ల, నవంబర్ 15 (డిడి 9 వార్త)** చర్ల కేంద్రంగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఏజెన్సీ ప్రజల అమాయ కత్వాన్ని ఆసరాగా తీసుకొని గడువు ముగిసిన విషపూరితమైన ఆహార పదార్థాలను యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. అధిక లాపాపేక్షతో నాణ్యతకు నామం పెట్టి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. నాణ్యతలేని, స్వచ్ఛతలేని ఆహారం తిని అస్వస్థతకు గురయ్యే వారిలో చిన్నారులే అధికంగా ఉండటం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా విడిగా విక్రయించే పాల పదార్థాలు(ప్యాకేజ్ ఫుడ్స్ కాకుండా) బాదంపాలు, మిల్క్ షేక్స్, స్వీట్స్ మొదలైన వాటికి నిర్ణిత గడువు తేదీ (ఎక్స్పైరీ డేట్ )ఉండకపోవడం వలన ఆ పదార్థాలను గడువు ముగిసిన తర్వాత కూడా వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అవి విడి ఆహార పదార్థాలు అవడం వలన కొనుగోలుదారులు వాటి నాణ్యతను గడువు తేదీని తెలుసుకునే అవకాశం లేదు కనుక వాటిని సేవించి అస్వస్థత పాలవు తున్నారు. ఎక్స్పైరీ డేట్ ముగిసిన తర్వాత ఆహారం తినడం సురక్షితం కాదని తెలిసి వ్యాపారులు వాటిని విక్రయిస్తున్నారు. మరికొందరు వ్యాపారులు శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ వీటిపై ప్రభుత్వం నిర్ణయించిన, కంపెనీలు ముద్రించిన గరిష్ట రిటైల్ ధర (ఎంఆర్ పి ) కంటే అధిక ధరకు వినియోగదారులకు విక్రయిస్తున్నారు. ఎంఆర్ పి అంటేనే అత్యధిక ధర అని అర్థం ఇందులోనే ఉత్పత్తి ఖర్చులు, రవాణా ఖర్చులు, పన్నులు, లాభాలు అన్ని కలిసి ఉంటాయి. అలాంటిది అమాయక ప్రజల నుండి నిరక్షరాస్యులైన పేద ప్రజల నుండి వ్యాపారస్తులు అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడమే దీనికి కారణమని అధికారుల అండదండలతోనే వ్యాపారుల ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ ఆహార పదార్థాలు తినడం వలన క్యాన్సర్, లివర్ డిసీజెస్, హార్ట్ ఎటాక్, వాంతులు, డయేరియా వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీ స్తాయని, మసాలాలు, వంట నూనెలు, పాలు, పన్నీర్ లాంటివి ఎక్కువగా కల్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వెల్లడిస్తున్నారు. హోటల్స్, రెస్టారెంట్స్ లో వాడే వంట నూనెలు తిరిగి మళ్లీ మళ్లీ వేడి చేసి వాడడం వలన అనేక రకాల జబ్బులు వస్తున్నాయని నివేదికలు వెల్లడి స్తున్నాయి. ఈ కల్తీ ఆహార పదార్థాలను విక్రయించే వారిని అరికట్టాలని ఆ ఆహార పదార్థాలను విక్రయించే షాపు యజమానులపై చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామాల్లో సైతం కల్తీ ఆహారం రాజ్యమే లుతోందని దీనిని నియంత్రించి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు. అత్యాశతో వ్యాపారులు అధిక లాభాల కోసం అతి తక్కువ ధరలకు నాణ్యతలేని వంట నూనెలు, మాంసం, పిండి పదార్థాలు, పాలు వంటివి విక్రయించి వాటితో తయారుచేసే ఆహార పదార్థాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తద్వారా వ్యాపారులు లాభపడుతున్నారు కొనుగోలుదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాశిరకం సరుకు, వస్తువులు వాడడం మూలంగా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని దీని పర్యవసానం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని సంబంధిత అధికారులు ఈ రకమైన కల్తీ ఆహార పదార్థాలపై, వీటిని విక్రయించే వ్యాపారులపై నిఘా పెట్టి కల్తీని అరికట్టాలని కోరుకుంటున్నారు.







# నాణ్యమైన ధాన్యానికే మద్దతు ధర

- మద్దతు ధర దక్కాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- తేమశాతం 17 లోపు ఉండేలా ధాన్యం అరబెట్టాలి
- ఎఫ్ ఏ క్యు నిబంధనలు విధిగా పాటించాలి
- జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్



**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

రైతులు పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర లభించాలంటే ఎఫ్ ఏ క్యూ నిబంధనలు పాటించాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. డిడి 9 వార్త జిల్లా ప్రతినిధితో ఆయన శనివారం మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గాను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలు పాటించిన దాన్యాన్ని తీసుకువస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. ఈ సీజన్లో వరి కోతలు ఇప్పటికే కొన్ని చోట్ల ప్రారంభమయ్యాయని, ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తుందని తెలిపారు. జిల్లాలో రైతుల పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు సుమారు 200 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినాము అని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని ఆయన సూచించారు. రైతులు ఆరుగాలి శ్రమించే పండించిన ధాన్యం పంటకు ప్రభుత్వం మద్దతు ధర పొందాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోక తప్పదని ఆయన అన్నారు. ముఖ్యంగా ధన్యవాదాలు తీసుకెళ్తే మద్దతు ధర రాక నష్టపోతారని తగిన జాగ్రత్తలు పాటించాలని సురేష్ కుమార్ సూచించారు. వరి కోతలకు ముందు వరి గింజలన్నీ బంగారు వర్ణంలోకి వచ్చిన తర్వాతనే కోతలు ప్రారంభించాలని మరి కొంతమంది పొలంలో ఉన్న కల్తీ మొక్కలను తీసివేసి కోతకు 15 నుంచి 20 రోజులు ముందే నీటి తరలింపు వేయాలని అన్నారు. ఒక రకానికి చెందిన వరి ధాన్యాన్ని మరో రకం వరి ధాన్యంతో కలిసి పొలం వద్ద సరైన గ్రేడింగ్ చేయాలని గడ్డిని తీసివేసి గింజలను చూసి గాలి పంకల సహాయంతో తాళి గింజలు లేకుండా శుభ్రంగా తూర్పుర పట్టాలని తేమ శాతం 17 లోపు ఉండే వరకు దాన్యన్ని ఆరబెట్టాలని తెలిపారు. ధాన్యం కళ్ళు కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, పంటను ఆరబెట్టే సమయంలో రాళ్లు, మట్టి పెల్లలు చెత్తచెదారం వంటి పెద్ద లేకుండా చూడాలని నిల్వ చేసుకోవాలని సూచించారు.

# నర్సాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలం (ములుగు) లోని నర్సాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించి సెంటర్లోని గదులను మందులను రిజిస్టర్లను వీక్షించి అత్యవసర చికిత్స మందులను సమకూర్చుకోవాలని లేని యెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి తీసుకోవాలని తెలిపారు . అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందిని హెచ్చరించారు. విపరీతమైన చలి ఉన్నందున



, ప్రజలు ఎక్కువ సమయము చలిలో గడపకూడదని, శరీరాన్ని కప్పి ఉంచే దుస్తులను మరియు శరీరం వెచ్చగా ఉంచే దుస్తులను వాడాలని వేడిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని ముఖ్యంగా వృద్ధులు పిల్లలు ఈ చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు జలుబు దగ్గు జ్వరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారించే చికిత్స చేయించాలని తెలుపుతూ, ఇట్టి విషయాలను గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్త శారద మరియు అశో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదీవాసి ప్రజల సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం

- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 15, డి డి 9 వార్త**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బక్క చింతలపాడు, కిష్టారంపాడు, వీరాపురం, రాళ్ళపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరి గూడెంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. సిఆర్పిఎఫ్ 141 అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు. మా




వోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు నెస్టిల్ కంపెనీ సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమల వలన డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్టిల్ కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యల పరిష్కార నిమిత్తం డిఇఓ ని కలిసి చర్చించి వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఓ ని కలిసి సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పంట కార్మికులు రావాల్సిన పెండింగ్ బిల్స్ అల్పాహారంతో సహా కోడిగుడ్లు వంట బిల్లులు వేతనాలు 9 నెలలుగా పెండింగ్లో ఉంటే వంటలు ఎలా చేస్తారు అని అన్నారు. అలాగే ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం రూపాయలు 10000 ఎప్పటి వరకు చెల్లిస్తారు. అలాగే పథకాన్ని ప్రైవేటు పరం చేయకూడదు అన్నారు. అలాగే ఒక్కటే కూరకు డబ్బులు ఇచ్చి, రెండు కూరలు వండమంటే ఎలా, ఆరు రూపాయల కోడిగుడ్డుకి ఇచ్చి ఏడు రూపాయలు పెట్టి కొనుగోలు చేసి వడ్డించాలో అంటే ఎలా ? అని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అందుకు డీఈఓ మీ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాము, అలాగే జిల్లాలో మా వల్ల ఎలాంటి సహకారమైనా మేము అందిస్తాము అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది,కనుక సమస్యలను పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది,,ఈ సమావేశంలో పాల్గొన్నవారు డీఈవో తో పాటు జిల్లా అధికారులు అలాగే మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సామల రమ,, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షులు పోరెడ్డి ప్రమీల, మండలాల అధ్యక్షులు అంకం పద్మ,పౌర రాధ, మాలగాని కమల, జనగాం శోభ, ముద్దబోయిన భారతి, కడుముల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలి

- వెంకటాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ సీతారామారావు

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వైస్ చైర్మన్ సీతారామారావు అన్నారు. శనివారం మల్లయ్య పల్లి లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, 17 శాతం తేమ ఉండేలా చూసు కోవాలన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2,389, కామన్ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ యాసం శంకరయ్య మాజీ సర్పంచ్ జాటోత్ జగరం నాయక్ సెంటర్ ఇన్చార్జ్ సునీత డైరెక్టర్ సంపత్ నాయక్ మల్లయ్య పల్లె వ్యవసాయ రైతులు హమాలీలు పాల్గొన్నారు.



# చోరీకి గురైన ద్విచక్ర వాహనం

- **వరుస చోరీలతో బెంబేలెత్తిపోతున్న వాహనదారులు**

**బోనకల్,నవంబర్ 15,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోటా హనుమంతరావు శుక్రవారం తన వ్యవసాయ పనుల నిమిత్తం జానకిపురం పెద్ద వాగు దగ్గర ద్విచక్ర వాహనాన్ని పెట్టుకొని వ్యవసాయ పొలానికి వెళ్లి చూడడడంతో తన ద్విచక్ర వాహనాన్ని కనిపించలేదు, చుట్టుపక్కల ఎక్కడ చూసిన కనిపించలేదు, తన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారన్నారు,ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు హనుమంతరావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా పలు ద్విచక్ర వాహనాలు అపహరణకు గురైనట్లు మరి కొంతమంది బాధితులు తెలిపారు.



# గిరిజన స్వసంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సుముండ 150 జయంతిని ఘనంగా నిర్వహించిన

- **మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు**

**మంగపేట, నవంబర్ 15డీడీ9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండల శనగకుంట గ్రామంలో బీర్స ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి బిర్సా ముండా చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఘనంగా జయంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతున్న మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ బిర్స ముండా ఆదివాసీ మొదటి తరం స్వతంత్ర సమరయోధుడు స్వాతంత్ర పోరాట యోధుడు 19వ శతాబ్దం చివరలో బీహార్, ఝార్ఖండ్ అడవి ప్రాంతాలలో బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా పోరాడిన బిర్స ముండా 1875 నవంబర్ 15న జన్మించారు కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతినీ ఆదివాసిల ఆత్మగౌరవ దినోత్సవంగా జరుపుకోవాలని కోరుతూ బిర్స 1900జూన్ 9న మరణించారు ఝార్ఖండ్ రాష్ట్ర స్థాపన దినోత్సవాన్నీ కూడా ఆయన జయంతి రోజునే నిర్వహిస్తున్నారు గత ఏడాది బిర్స జయంతి సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము ఆయన స్వ గ్రామమైన ఉలిహత్ వెళ్లారు ఇది ఝార్ఖండ్ రాజదని రాంచి కి 70 కిలోమీటర్ల దూరం ఉంటుంది బిర్స ముండా స్వస్థలాన్ని సందర్శించిన తొలి రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము కాబట్టి ఆదివాసులు అందరూ కూడా ప్రతి గూడెం ప్రతి గ్రామాన ఒక పండుగలాగా జరుపుకోవాలని కోరుకుంటూ మునుముందు మన ఆదివాసి పోరాట యోధుల ఏ కార్యక్రమమైనా ఆదివాసీలు అందరూ ఐకమత్యంతో జరుపుకోవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు, గ్రామ పెద్దలు తోలేం నాగబాబు, తోలేం వెంకన్న, ఎట్టి రవీందర్, తోలేం నరసింహారావు, పెసా మోబిలైజర్ జిగట్ట శ్రీను, మాజీ ఎంపీటీసీ నర్సక్క, ఆక తిరుమల్ రావు, తోలేం సుధాకర్, పెద్దల రాంబాబు, పెద్దల దేవేందర్, ఎట్టి నవీన్, మహిళాలు ఇరుప అరుణ, బోదెబోయిన లత, తాటి సతీష్, ఎట్టి శేషయ్య, నాగరాజు, బాలకృష్ణ, నరేష్, రాంబాబు, నాగేంద్ర పాల్గొన్నారు

# గోవిందరావుపేట మండలంలో ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట, నవంబర్ 15: డిడి9( ప్రతినిధి )**



ఆదివాసి హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడి, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమ జ్వాలను రగిలించిన మహాయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం గోవిందరావుపేట మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కమిటీ సమావేశం రత్నం రాజేందర్ అధ్యక్షతన జరగగా, పార్టీ కార్యాలయంలో బిర్సా ముండా జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ, "ఆదివాసీల భూములు, అరణ్యాలు, జీవన విధానాలను కాపాడేందుకు బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా, ఆదివాసీ గిరిజన సమాజానికి స్వాభిమానం, స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన నాయకుడు ఆయన" అని పేర్కొన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న అటవీ హక్కులు, భూముల రక్షణ, వనరుల వినియోగంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. బిర్సా ముండా చూపిన దారి నేటి పరిస్థితుల్లో మరింత అవసరమైందని, ఆయన ఆలోచనలు కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ, కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, జ్ఞానం వాసు, చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, కట్ల బ్రహ్మాచారి, రత్నం ప్రవీణ్, ఆగి రెడ్డి, టి.ఎల్. రవి, జజ్జరి దామోదర్, దుగ్గి చిరంజీవి పాల్గొన్నారు.

# చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలి

- **విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి.**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ని తన ఛాంబర్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు, రోల్ మోడల్పై విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యతపై చిన్న రోల్ ప్లే కూడా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. దిశా ఫౌండేషన్ భాగస్వామ్యంతో జిల్లా లోని 72 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ చదవడం నేర్చుకునే ప్రోగ్రాం అమలవు తుందని అన్నారు. తద్వారా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి ఎస్, ములుగు, బంజరుపల్లి పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, దిశ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎం.డి. ముబీన్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.



# డిసెంబర్ 1న "పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి'ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి"

- **పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ కౌంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్'పై పెట్టాలి.**
- **కామారెడ్డి జిల్లాకు పోలీస్ కిష్టయ్య పేరు పెట్టాలి.**
- **అచ్చునూరి కిషన్ ముదిరాజ్**
- **మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు.**

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో'ని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషినల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో..... మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ..... తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో భాగంగా ఉద్యమం'పై మనస్తాపం'తో 1 డిసెంబర్ 2009న కామారెడ్డి పట్టణం నడిబొడ్డున తన తుపాకితో కాల్చుకొని మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అని, ఆయన మరణం స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు. పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, నిర్వహించాలని, అంతే కాకుండా ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసి, కామారెడ్డి జిల్లాకు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.



# ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం,నవంబరు 15,(డిడి9 వార్త):**

ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్,మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు.లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓలు జాగ్రత్తలు పాటించాలని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరికరాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకునేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఒత్తిడిలు పట్టించుకోవద్దని, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు,సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్ధిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు.

పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు.పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్డు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించిన డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పని సరిగా బీమా కల్పించాలని అన్నారు.పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసే లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించు కుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి శ్రీనివాసరావు,ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ల్మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు,ఏపీఎంలు, డీపీఎంలు,డెయిరీ ఏపీఓ. అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి పూనెం ప్రదీప్ డిమాండ్

**భద్రాచలం నవంబర్ 15 డిడి9 వార్త**



భద్రాచలం పట్టణంలో ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీ వ్యవస్థలు విచ్చలవిడిగా ఆక్రమణకు గురవుతున్నాయని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటు చేసిన కాలిబాటలను ఆక్రమించి అక్రమ బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని, దీనికి అధికారులు చేయూతనిస్తున్నారని ఆయన విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలను కాపాడాల్సిన అధికారులు రాజకీయ మద్దతుతో చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమిత ఫుట్‌పాత్‌లను క్లియర్ చేసి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే కోర్టులో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# బీహార్‌లో బీజేపీ జెండా... 8వ కాలనీ లో సంబరాలు

- **ఎన్డీఏ ఘనవిజయంపై మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ నేతృత్వంలో సంబరాలు**

**పెద్దపల్లి,నవంబర్ 15(డీడీ9 వార్త):**

బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ ఘన విజయం సాధించిన నేపథ్యంలో 8వ కాలనీ తెలంగాణ చౌరస్తా సంబరాలతో కిక్కిరిసింది. బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని విజయోత్సవాన్ని జరుపుకున్నారు. విజయ సంబరాల్లో స్వీట్లు పంచుకుని, బాణసంచా కాల్చి, ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు.

**కుల శశికుమార్ మాట్లాడుతూ...**

బీహార్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలకు ధృవీకార ముద్ర వేసారని, 'సబ్కా సాథ్-సబ్కా వికాస్' సిద్ధాంతం దేశవ్యాప్తంగా ప్రజల హృదయాలను గెలుచుకుంటోందని పేర్కొన్నారు. దేశాన్ని శక్తివంతమైన అభివృద్ధి భారత్‌గా తీర్చిదిద్దేందుకు మోదీ కృషికి బీహార్ ఇచ్చిన స్పందనే ఈ విజయమని నేతలు వ్యాఖ్యానించారు.రాబోయే ఎన్నికలకు ఈ ఫలితం కీలక సంకేతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూకిరి రాజు, ఆకుల శశికుమార్, ఆకుల కుమార్ గౌడ్, మార్చేపల్లి శ్రీనివాస్, బి.జె.పి.వై.ఎం జిల్లా నాయకులు బద్రి దేవేందర్, ఎస్.కె. పాషా, పోట్ల వెంకటి, అంకం కుమార్, శెట్టిపాలెం నాగేందర్, చొప్పరి లక్ష్మణ్, బండి రంజిత్, అనిల్ కుమార్, బిఎంఎస్, వి.హెచ్.పి నాయకులు వేణుగోపాల్‌రావు, దావా రాజిరెడ్డి, కందుల నరహరి, కాశెట్టి వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.



# ఎన్.టి.పి.సి తవ్వకాలలో బయటపడిన పురాతన అమ్మవారి విగ్రహం

- **నర్రశాలపల్లిలో ఘన ప్రతిష్ఠ ఆలయానికి శాశ్వత స్థలం కేటాయించాలని ఎన్.టి.పి.సి యాజమాన్యాన్ని కోరిన నేతలు**

**పెద్దపల్లి,నవంబర్ 15(డీడీ9 వార్త):**

ఎన్.టి.పి.సి సోలార్ ప్లాంట్ తవ్వకాలలో బయటపడిన పురాతన అమ్మవారి విగ్రహాన్ని నర్రశాలపల్లి లోని కాళీ స్థలంలో ఘనంగా ప్రతిష్ఠించారు. గురువారం జరిగిన కార్యక్రమానికి హిందూ ఐక్యవేదిక, ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రత్యేకంగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ... అమ్మవారికి శాశ్వతంగా గౌరవనీయమైన స్థలం కేటాయించాలి. ఆలయ నిర్మాణానికి ఎన్.టి.పి.సి యాజమాన్యం ముందుకు రావాలి అని డిమాండ్ చేశారు. ఆలయం నిర్మాణానికి అవసరమైన అన్ని వసతులు వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు రవికంటి వరప్రసాద్, రాకేష్, కుమార్, కంతాల సంతోష్ రెడ్డి, బుర్ర శంకర్ గౌడ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి, హర్ష బుడిద హ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ తలుపులు తట్టిన మైసమ్మ తల్లి!

- **46 మైసమ్మ గుడుల కూల్చివేత... ఢిల్లీ దాకా చేరిన ఫిర్యాదు**

**పెద్దపల్లి,నవంబర్ 15(డీడీ9 వార్త):**

గోదావరిఖని ప్రాంతంలో ఇటీవల కూల్చివేయబడిన 46 మైసమ్మ గుడుల అంశం ఢిల్లీ దాకా చేరింది. స్థానిక అధికారుల చర్యలపై ఆధారాలతో సహా బీజేపీ రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్‌కుమార్ ఒకేసారి లోక్‌పాల్, పర్సనల్ అండ్ పబ్లిక్ గ్రీవియెన్సెస్ మంత్రిత్వ శాఖ సి.పి.జి.ఆర్.ఏ.ఎం.ఎస్ కు ఫిర్యాదులు పంపించారు. అలాగే తెలంగాణ గవర్నర్, చీఫ్ సెక్రటరీలకు కూడా నివేదన చేశారు. అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ, డీసీ వెంకటస్వామి తదితరుల చర్యలపై విచారణ జరిగేలా కేంద్రస్థాయికి ఫిర్యాదు పంపినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కోమల మహేష్, సుల్వ లక్ష్మీ నరసయ్య, ఐత పవన్ కుమార్ మాట్లాడుతూ... హిందువుల విశ్వాసాలను దెబ్బతీస్తూ దేవాలయాలను కూల్చిన అధికారులపై చర్యలు తీసుకునేవరకు పోరాటం ఆగదు. వన్‌టౌన్, ఎన్.టి.పి.సి పోలీస్ స్టేషన్లలో చేసిన ఫిర్యాదులపై స్పందన లేకపోతే హైకోర్టు దాకా వెళ్తాం అని హెచ్చరించారు.





# శభాష్ దేవాపూర్ పోలీసులు!

- **అపస్మారక స్థితిలో వ్యక్తి--- ముందస్తు చర్యలతో ప్రాణాపాయం నుంచి రక్షించిన ఎస్ఐ గంగారం**

**పెద్దపల్లి,నవంబర్ 15(డీడీ9 వార్త):** దేవాపూర్ పోలీసుల అప్రమత్తత ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడింది. ఉదయం 8 గంటల సమయంలో కాల్వల తిరుపతి అనే వ్యక్తి తన భార్యతో గొడవ జరగడంతో “బతకడం ఇష్టం లేదు--- చచ్చిపోతాను” అంటూ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. చాలా సేపటి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని అడ్డాలన్నీ వెతికినా కనిపెట్టలేకపోయారు.

చివరకు తిరుపతి పెద్ద కుమారుడు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ గంగారం వెంటనే స్పందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా కేవలం గంటలోనే తిరుపతి ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన ఎస్ఐ, సిబ్బందితో కలిసి దేవాపూర్ శల్పల వాగు పక్కన ఉన్న అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తిరుపతి ఒక చెట్టు కింద అపస్మారక స్థితిలో వాలిపోయి ఉండటం గుర్తించిన పోలీసులు అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

పోలీసుల చొరవ, సమయస్ఫూర్తిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి చీకటి కార్తీక్

**భద్రాచలం, నవంబర్ 15 (డిడి9 వార్త)** యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త ఐక్యతతో కృషి చేయాలని యువజన కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ పిలుపునిచ్చారు. భద్రాచలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... భద్రాచలం నియోజకవర్గం, టౌన్, దుమ్ముగూడెం, చర్ల మండలాల పరిధిలోని ఖాళీగా ఉన్న యూత్ కాంగ్రెస్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా చూడాలని, సమష్టిగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్ టెండ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని కార్తీక్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ సహా పలువురు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో

- **బుక్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ సంపత్**

**డి డి9 వార్త, ములుగు బ్యూరో :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 2వ రోజున జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు నందు బుక్ ఎగ్జిబిషన్ (పుస్తక ప్రదర్శన) కార్యక్రమం జె. సంపత్ , నగర పురపాలక సంఘం కమిషనర్ గారిచే ప్రారంభించబడినది . ఇట్టి కార్యక్రమంలో అరుదైన పుస్తకములు, కాంపిటేటివ్ పుస్తకములు, చిన్నపిల్లలకు సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మికతకు సంబంధించిన పుస్తకములు మరియు ఇతర పుస్తకంలో ప్రదర్శించబడినవి ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలు 14th నుండి 20వ తారీకు జరిగే గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు సమ్మక్క మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

- **జాతర సమయం లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దుకాణాలు నడపాలి అని గ్రామసభ తీర్మానం......**

**తాడ్వాయి (నవంబర్ 15 డిడి 9వార్త):-** మండలం లోని ఊరట్టం గ్రామపంచాయతీ లో కార్యదర్శి సునీత ,పేసా మొబైలిజర్ గొంది రమేష్ ఆధ్వర్యంలో లో స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఘనంగా జరుపుకున్నారు.... బిర్సా ముండా స్ఫూర్తి తో ముందుకు పోవాలి అని తీర్మానం చేసుకున్నారు. అనంతరం గ్రామసభ లో మేడారం జాతరకు ఊరట్టం ప్రాంతంలో నిర్వహించే బెల్లం దుకాణం, కొబ్బరి దుకాణాలు, కోళ్ల దుకాణాలు, మద్యం దుకాణం లు మొత్తం గ్రామపంచాయతీ కె ఇవ్వాలి అని తీర్మానం చేసి కలెక్టర్ కు పంపించండం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు చేర్ప వెంకట నర్సయ్య, కోటే రామయ్య, చేర్ప రవీందర్, గొంది సాంబశివరావు, పాయం నాగరాజు, చర్ప చంద్ర శేఖర్, చర్ప వీరమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి ని ఘనంగా నిర్వహించిన బర్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి...

**నవంబర్ 15 డిడి9 వెంకటాపురం ( నూగురు).**



కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా బర్లగూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక అధ్యక్షతన భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకను ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా బీర్స ముండా చిత్ర పటానికి సిద్దబోయిన సర్వేష్, కొర్స నర్సింహా మూర్తి పూలమాల వేసినారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకను బర్లగూడెం గ్రామపంచాయతీ లో నిర్వహించినట్టు ప్రజలకు తెలిపారు. అనంతరం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, న్యాయవాది చింత సమ్మయ్య, తుడుం దెబ్బ జిల్లా నాయకులు సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి మాట్లాడుతూ తెల్ల దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన స్వతంత్ర సమర యోధుడు బీర్స ముండా అని కొనియాడారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి సమీపంలోని ఉలి హాట్ గ్రామం లో 1875 నవంబర్ 15 న జన్మించారు అని వారు తెలిపారు. 19 వ శాతబ్ద పు చివరి రోజుల్లో మధ్యప్రదేశ్, జార్ఖండ్, బీహార్, చతీష్ఘడ్ బ్రిటిష్ వారికీ వ్యతిరేఖంగా జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి బీర్స ముండా నాయకత్వం వహించడని అన్నారు. సామ్రాజ్య వాద వలస పాలకుల నిరంకుశంత్వానికి వ్యతిరేఖంగా పోరాటం చేసి భగవాన్ బీర్స గా పేరుగాంచినట్టు వివరించారు. ప్రజల నుండి అధిక పన్నులు వసూలు చేస్తూ, ప్రజలను చిత్రహింసలు గురి చేస్తున్న బ్రిటిష్ వారికీ వ్యతిరేకం గా ఎన్నో పోరాటాలు చేసారు. రవి హస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడగడలాడించిన మన్యం వీరుడు బీర్స అని కొనియాడారు. 1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే ఆదివాసీలు తెల్ల దొరల పై తిరుబాటు చేసారని అన్నారు. ఆదివాసీ యోధుల చరిత్రని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన బాధ్యత పాలకుల పైన ఉందని గుర్తు చేసారు. ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిన బీర్స ముండా స్వతంత్ర పోరాటమే నేడు సెంట్రల్ పార్లమెంట్ లో ఆయన విగ్రహం పెట్టడానికి కారణం అయిందన్నారు. బీర్స ముండా చరిత్రని పాఠ్యంశాల్లో పొందు పర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.. మొట్టమొదటిసారిగా బర్లగూడెం గ్రామ పంచాయతీ లో బీర్స ముండా 150 జయంతిని నిర్వహించిన కార్యదర్శి తాటి మౌనికకు పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో లో ఉంటున్నారని అన్నారు. అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పాయం రాంబాబు, పుష్ప, గోపి నాద్, పోతు రాజు, కుచ్చింటి చందర్ రావు, తాటి చందర్ రావు, పాయం రాంబాబు, శ్రీరాములు,రాజు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు..

# స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా

- ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు- గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో



**నవంబర్ 15 డిడి9వార్త వెంకటాపురం (నూగురు).**

ఆదివాసీ హక్కుల తొలి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం నాయకులు పూనెం సాయి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ.నాడు బ్రిటిషర్లు అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధులు బీర్సా ముండా అని,తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్ష ముండా చిన్నవయసులోనే కన్నుమూసిన ,పది కాలాల పాటు అందరూ గుర్తు పెట్టుకునేలా బ్రిటిష్ వాళ్ళతో పోరాటం సాగించాడని గుర్తు చేశారు.ఆనాటి బ్రిటిష్ దాష్టికాల్ని ఎండగట్టి ఆదివాసులను సమీకరించి,వారిని చైతన్యవంతులను చేశాడని అన్నారు.ఆదివాసీల సమూహాన్ని ఏర్పాటు చేసి, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా బిర్సా ముండా పేరొందాడని కొనియాడారు.ఆదివాసీ ప్రతి ఘటన ప్రమాదాన్ని గుర్తించిన బ్రిటీషు పాలకులు ఆయన్ను అరెస్టు అరెస్టు చేసి విషప్రయోగం చేసి హతమర్చారని తెలిపారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆదివాసీ హక్కుల కోసం కంకణం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరావు,పర్షిక మోహనరావు కార్యకర్తలు పర్షిక బాబురావు,వెంకటేష్,దిలీప్, రాజేష్, పార్థు,జస్వంత్, సబక సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు

# వేతనాలు, పీఆర్‌సీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

- లేనియెడల 17 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరిక



**అశ్వాపురం, నవంబర్ 15 (డిడి9 వార్త)**

రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో పాటు, 7 నెలల పీఆర్‌సీ బకాయిలు ఇంకా చెల్లించకపోవడంపై మండలంలోని ఎన్ఎచ్ఎం కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 17 నుండి నిరవధిక సమ్మె ప్రారంభిస్తామని హెచ్చరిస్తూ, సమ్మె నోటీసును మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తనకు ఏయన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు మరియు ఏఐటీయూసీ నాయకులు గురువారం అందజేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ— రెగ్యులర్ సిబ్బందికి ప్రతినెలా 1వ తేదీన వేతనాలు విడుదల చేస్తూ, కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్ సిబ్బందిపై మాత్రం వివక్షత చూపుతున్నారని మండిపడ్డారు. జీతాలు ఆలస్యం కావడంతో బ్యాంకు ఈఎంఐలు పెండింగ్లో పడటం, చెక్కులు బౌన్స్ కావడం, సిబిల్ స్కోరు దెబ్బతినడం వంటి సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సెప్టెంబర్-అక్టోబర్ జీతాలు ఇంకా అందలేదని, వెంటనే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, తాజాగా నిర్వహించిన ఎం పి హెచ్ డబ్ల్యు , ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏయన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు ఇందిర, భిక్షమమ్మ, నాగమణి, శారద, రాజేశ్వరి, దేవి, రాజ్యలక్ష్మి, భవాని, రాములమ్మ, శైలజ, వెంకటనరసమ్మ, స్వర్ణ, వెంకమ్మ, ప్రియ, మౌన్య, పూర్ణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫోటో & వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...

- ప్రముఖ సీనియర్ ఫోటో గ్రాఫర్ ఎస్.కే. షరీఫ్ గారికి సంతాపం



**నవంబర్ 15 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్, ఎన్నో అవార్డులు అందుకున్న ఎస్.కే. షరీఫ్ గారి ఆకస్మిక మరణం ఫోటోగ్రఫీ రంగానికి తీరని లోటుగా మిగిలింది. వెంకటాపురం మండల కేంద్రంలో స్పందన ఫోటో & వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంతాపం సభ ఏర్పాట్లు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రఫీ వర్గాలు, కళా ప్రేమికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన స్మృతికి నివాళులు అర్పించారు. దశాబ్దాలపాటు ఫోటోగ్రఫీ ప్రపంచంలో అనేక కళాత్మక క్షణాలను సృష్టించిన ఆయనను అందరూ గౌరవంతో గుర్తుంచుకుంటున్నారు. కేవలం కెమెరా నిపుణుడు మాత్రమే కాదు, ఫోటోకు ప్రాణం పోసే కళాకారుడిగా, ప్రతి ఫ్రేమ్‌లో భావాన్ని సజీవం చేసే నైపుణ్యం ఆయన ప్రత్యేకత. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు లేదా సామాజిక కార్యక్రమాలు — ఏ సందర్భమైనా, షరీఫ్ గారి క్లిక్‌లో పట్టబడిన ప్రతి ఫోటో ఒక కథ చెబుతుందని అభిమానులు పేర్కొంటారు. కొత్తగా ఫోటోగ్రఫీ నేర్చుకునే యువతకు ఆయన గొప్ప గురువుగా నిలిచారు. కెమెరా టెక్నిక్స్ గానీ, ఫ్రేమ్ సెట్టింగ్స్ గానీ, తన అనుభవాన్ని ఎవరితోనైనా సందేహం లేకుండా పంచుకునే ఓ మహానుభావుడు. పేద కుటుంబాలకు ఉచితంగా సేవలందించడం, అవసరమైన వారికి కెమెరాలు ఇవ్వడం, ప్రోత్సాహక మాటలతో వారిని నిలబెట్టడం ఆయన మానవత్వానికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరాముల సధశివరావు, రాగం సాంబ, చెన్నం రాజు, వంకాయల రాము, వేల్పుల కిశోర్, చిట్యాల రవీందర్, బంధ రవి తదితరులు పాల్గొని షరీఫ్ గారి సేవలను స్మరించారు. ఆయన కెమెరా క్లిక్స్ ఇక వినిపించకపోయినా, ఆయన పట్టిన వేలాది భావోద్వేగ క్షణాలు ఎప్పటికీ ఆయనను గుర్తు చేస్తూనే ఉంటాయి. స్పందన యూనియన్ తరపున కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించింది.



# నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**మంగపేట నవంబర్ 15డిడి9 వార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ఇటీవల కాలంలో అనారోగ్యంతో స్వర్గస్తులైన జిమిడి ముత్తమ్మ దశదినకర్మకు అదే గ్రామానికి చెందిన నేతకాని కుల సంఘం నాయకులు ఆర్థిక సహాయం 4500 రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి మాట్లాడుతూ మా కులంలో ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా మా నేతకాని కుల సంఘం ముందుంటుందని అతను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం జిల్లా నాయకులు పూసల నరసింహా రావు మండల నాగార్జున్ హరికృష్ణ మరియు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త కుట్ర

- తెలంగాణ ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి --మాలమహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్

**భద్రాచలం, నవంబర్ 15 డిడి9 వార్త**

ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశ వ్యాప్త కుట్ర జరుగుతోందని మాలమహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ అన్నారు. భద్రాచలంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తొలుత పంజాబ్, హర్యానాలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అనంతరం తెలంగాణ, కర్ణాటకల్లో మాత్రమే దీనిని అమలు చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పుకొట్టుకునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీలకు రిజర్వేషన్ల పేరుతో ఎంగిలి మెతుకులు పడేసి, మంత్రి పదువులు మాత్రం ఇతర సామాజిక వర్గాలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. భారీ పరిశ్రమలు, వివిధ ఆర్థిక లబ్దిచేకూరేవి ఎస్సీలకు అక్కర్లేదా అని ఆయన ప్రశ్నించారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వలన వందలో నలుగురికే లబ్ది జరుగుతోందని, దేశ వ్యాప్తంగా 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారో ప్రధాని మోదీనే సమాధానం చెప్పాలన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాల సామాజిక వర్గం పై పగ తీర్చుకుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై తనకు ఏ విధమైన ఈర్ష ద్వేషాలు ఉన్నాయో చేసి చూపిస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులారా మాల జాతిని తొక్కేస్తున్నారు, ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉందని, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పల్లంటి రమేష్, అల్లాడి పౌల్ రాజు, బొజ్జ వెంకటేశ్వర్లు, చిట్టి రాజారత్నం, బాబు, బండికళ్ళ రవిబాబు, బత్తుల రమేష్ , బిట్ర సాయిబాబు, బల్లెం లక్ష్మణ్, కనపర్తి రాజారావు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా పడిన జాబ్ మేళా

**మణుగూరు నవంబర్15, (డిడి9 వార్త):**

ఈ నెల 19వ తేదీ న మణుగూరు పట్టణం లోని పి వి కాలనీ లో గల భద్రాద్రి స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళా అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్లు ఏరియా డి జి ఎమ్ పర్సనల్ తెలిపారు.తదుపరి జాబ్ మేళా తేదీని ప్రకటిస్తామని అన్నారు.నియోజక వర్గం లోని నిరుద్యోగ యువత ఈ అంశాన్ని గమనించాలని ఆయన తెలిపారు.





# మహిళలు రాజకీయంగా ఎదగాలి

**బోనకల్,నవంబర్15,(డిడి9 వార్త):**

గ్రామ పరిపాలనలో మహిళలు ముందంజలో ఉంటూ ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొనాలని రెండు రోజులు శిక్షణా కార్యక్రమం స్థానిక రైతు వేదికలో నిర్వహించారు.శుక్ర,శని రోజుల్లో శిక్షణలో భాగంగా, బోస్కో సేవా కేంద్ర,హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర అనే అంశంపై గ్రామస్థాయిలో ఎలక్షన్లో పాల్గొననున్న మహిళ నాయకులను అవగాహన సదస్సును గోవిందాపురం ఏఎల్సి సెంటర్ వేదికలో నిర్వహించడం జరిగింది. పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై వచ్చే పంచాయతీ ఎలక్షన్లో మహిళా పాత్ర పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై వివరించారు పురుషులు మహిళలతో సమానంగా అభివృద్ధి చెందుతూ గ్రామస్థాయిలో పరిపాలనలో కూడా మహిళలు ఎదగాలని చెప్పి ఆకాంక్షించారు అంతేకాకుండా ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధి సురేష్ కి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ గుడ్ గవర్నెన్స్,నాయకత్వ లక్షణాల పైన అవగాహన కల్పించి ముఖ్యంగా మహిళలు రాజకీయ రంగంలో పైకి రావడానికి పురుషుల పాత్ర కూడా ముందు ఉంటుందని దీంట్లో పురుషులు కూడా సహకరించాలని కోరారు, గ్రామస్థాయిలో రాజకీయంలో మహిళలు పాల్గొని వారి యొక్క ప్రాథమిక హక్కులు విధులు భంగం కలగకుండా మహిళలు ముందుకు వెళ్లే విధంగా పురుషులు వారికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే కరుణ ఎఫర్ట్ కోఆర్డినేటర్,లక్ష్మీకాంతం మాస్ డైరెక్టర్,బి ఎస్ కే ప్రతినిధులు జై శిరీష,గోపి బోనకల్ మాజీ ఎంపీపీ శ్రీమతి పాల్గొన్నారు.




# ఓటరు జాబితా సవరణపై ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 15 డిడి9 వార్త**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణ లోని అన్ని ఇఆర్ఓలు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు. ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్‌లు-అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు. సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఎలక్షన్ ట్రయినర్ సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంద బాబురావు 23వ వర్ధంతి

- **పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు**

**బోనకల్,నవంబర్15,(డిడి9 వార్త):**

మండల సిపిఎం మాజీ జడ్పిటిసి మంద బాబురావు 23వ వర్ధంతిని మండల కేంద్రంలోని ఆయన స్థూపం వద్ద శనివారం బాబురావు కుటుంబ సభ్యులు,బోనకల్ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.2001 లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో మంద బాబురావు సిపిఎం పార్టీ నుంచి ఘన విజయం సాధించారు. అనేక ప్రజా పోరాటాలలో మంద బాబురావు పాల్గొన్నారు.నవంబరు 15 వ తేది 2003 లో గుండెపోటుతో మంద బాబురావు మరణించగా ఆయన స్వస్మరణ సభను ఆనాడు బోనకల్ గ్రామ శాఖ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

నేడు 23వ వర్ధంతి సందర్భంగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు చెన్నా లక్ష్యాద్రి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్,పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు బాబురావు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ కన్వీనర్ బోయినపల్లి వీరబాబు,శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కెవిపిఎస్ మండల నాయకులు ఏసుపోగు బాబు,బోనకల్ గ్రామ శాఖ సభ్యులు భూక్య జాలు,నారపోగు జాన్ సైమన్,గద్దె రామారావు, గంగుల శివ, గడ్డికొప్పుల పుల్లయ్య, బొబ్బిళ్ళపాటి రాజు, రిటైర్డ్ ఉద్యోగి ఎస్ కె సిలార్, చొప్పకట్లపాలెం శాఖ కార్యదర్శి చలమల అజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, చిరునోముల పార్టీ సీనియర్ నాయకులు చేపూరి వెంకటేశ్వర్లు, దివ్యదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు కోపూరి ఇజ్రాయిల్, పల్లెకంటి గోపి,పల్లెకంటి నాగరాజు,మంద బాబురావు సతీమణి,సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు మంద కళావతి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో చెట్లు నరకడంపై భక్తులు ఆగ్రహం,,!!


- **జంపన్న వాగు రోడ్డు వెంట చెట్లు నరికడంపై భక్తులు ఆగ్రహం,,!!**
- **ప్రకృతి ఓడిలో మేడారంజాతర ఇదేనా,,,?**
- **భక్తులకు నీడనీచ్చెపచ్చనిచెట్లు కూలగొట్టె,,**
- **కోట్ల పనుల కోసం మాకు నీడలేక అవస్థలు తెచ్చె,,**
- **ఆరి పతున్న హరితహరం చెట్లు,,**

**ఏటూరునారం ఏజెన్సీ డిడి9వార్త (నవంబర్ 15)**

భక్తులు కాలుష్యం భారినపడకుండా ఉండెందుకు గతప్రభుత్వాలు పచ్చని చెట్లను పెంచింది, కోట్లాదిరూపాయలను వెచ్చించింది. కాని ప్రస్తుతం రోడ్డు వెడల్పుకోసం కాంట్రాక్టర్ ఆ పచ్చని చెట్లను మిషన్లతొ నరికివేసి నేలకూల్చెను, భక్తులు జంపన్నవాగులో స్నానాలుచేసి కాలినడకన గద్దెలకు వస్తున్నక్రరమంలొ రోడ్డువెంబడి చెట్లనీడలొ ఆగి,కూర్చోనేది చల్లటి గాలిపీల్చుకుని నీడలొ విశ్రాంతి సేదతీర్చుకునేది, భక్తులు గద్దెలకు చేరేలోపల పలుదపాలుగా అక్కడక్కడ ఆడుతు ఉల్లాసంగా ఉండేది, పచ్చనిచెట్లతొ మేడారం రోడ్లు కళ కళ గా ఉండేది,

**రోడ్డుకోసం,,చెట్లనుకూలగొట్టెను ,,!!**

రోడ్లపనుల కోసం కాంట్రాక్టర్లు రోడ్డుకు ఇరువైపుల ఉన్నపెద్ద,పెద్దచెట్లను? మిషన్లతొ నరికివేసి కూలగొట్టెను,




దీంతొ ఎడారిగా మారిన మేడారం గా కనిపిస్తుంది, అధికారులు కూడచూస్తుండిపోయరు, వాల్లవాటా వాల్లకు ఇస్తున్నారు చెట్లు ఎక్కడపోతె అధికారులకెందుకు అనెనర్లక్షంగా ఉన్నారు, మళ్లీచెట్లు ఎప్పుడు పట్టేది ఎప్పుడు



పెద్దగా పెరిగేది భక్తులకు నీడలేక వాగునుంచి గద్దేలకు వస్తున్నక్రమంలొ అవస్థలు పడుతువస్తున్నారు,లక్షలాది మంది భక్తులు వస్తున్నక్రమంలొ రోడ్డు వెంబడి నీడలేక ఇబ్బందులు పడవలసి వస్తుందని మండిపడ్డారు, దారిపోడవున ఉన్నచెట్లను తొలిగించడం ఏమాత్రం బాగాలేదన్నారు.

# ప్రజాధనం నిర్వీర్యం... నిరుపయోగం...

- **గ్రామపంచాయతీ నిర్లక్ష్యం... ఆరు నెలలుగా పక్కనపెట్టిన జేసీబీ తుప్పు పట్టి నాశనం**
- **ప్రజా ధనంపై ఎందుకింత నిర్లక్ష్యం?**



**ఏటూరునాగారం,నవంబర్ 15 (డిడి9 వార్త)**

ఏటూరునగారం మండల పరిధిలో గ్రామాభివృద్ధి కోసం తెచ్చిన జేసీబీ సుమారు ఆరు నెలలుగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వాడకుండా నిర్లక్ష్యంగా పడి ఉంది. వర్షాలు, ఎండల ధాటికి పరికరం పూర్తిగా తుప్పు పట్టి వాడుకోలేని స్థితికి చేరింది. పంచాయతీ ఆస్తులను ఇలా పక్కనపెట్టడం వల్ల ప్రభుత్వ నిధులకు నష్టం జరుగుతోందని గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**స్థానికుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి**

గ్రామాభివృద్ధి పనులు రహదారి లెవెలింగ్, కాలువలు, బోర్లెవెలింగ్, చెరువుల పరిరక్షణ, సైటు క్లీనింగ్ వంటి కార్యక్రమాల కోసం ఈ జేసీబీ కప్‌ను మండలానికి కేటాయించారు. అయితే, పంచాయతీ కార్యాల యాధికారుల బద్ధకంతో పరికరాన్ని నిర్ణీత సమయంలో ఉపయోగించకపోవడంతో అది నాశనమవుతోంది. దీంతో గ్రామంలో చేపట్టాల్సిన అనేక ప్రజాపనులు నెలలుగా నిలిచిపోయాయి.

**గ్రామ ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు**

గ్రామ సర్పంచ్, స్థానిక వేడుకుల కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఒక స్థానికుడు మాట్లాడుతూ...**

"పరిసరాల అభివృద్ధి కోసం తెచ్చిన పరికరాన్ని ఇలా వృథా చేయడం బాధాకరం. ప్రభుత్వ డబ్బు పెట్టి కొనిపెట్టిన వస్తువు పనికొచ్చేలా ఉంచాలి. కానీ ఇక్కడ అధికారులు పరిచయం చూపడం లేదు" అన్నారు.

**పనులు ఆగిపోవడంతో గ్రామ అభివృద్ధి నిలిచింది**

గ్రామంలో ప్రస్తుతం నిలిచిపోయిన పనుల జాబితా కూడా పెద్దగానే కనిపిస్తోంది. ముఖ్యంగా—

**కొత్త లేఅవుట్లలో రోడ్‌లు చేయాల్సిన పని**

శ్మశానవాటికలో లెవెలింగ్

పాఠశాల ప్రాంగణం శుభ్రపరిచే పని

కాలువల తవ్వకం గ్రామ చెరువుకు సంబంధించిన పూడికతీత కార్యక్రమం

ఈ పనులన్నీ జేసీబీ లేక నిలిచిపోయాయని గ్రామ పెద్దలు వివరించారు. పంచాయతీ అభివృద్ధి నిధులు అందుబాటులో ఉన్నా, పరికరం వృథా కావడం వల్ల పనులు ప్రారంభం కావడం లేదని వారు తెలిపారు.

**"సంక్షేమ పథకాలు ఇచ్చి... వాటి అమలు మాత్రం లేవు" — యువత అభిప్రాయం**

గ్రామ యువత నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం నిధులు, పరికరాలు పంపిస్తే... వాటిని వినియోగించడంలో స్థానిక అధికారుల నిర్లక్ష్యం పెద్ద అడ్డంకిగా మారుతోందని అన్నారు. "జేసీబీ కప్‌ను కాపాడటానికి ఏ చర్యలు తీసుకోలేదు. పైగా దానిని బయట ఉంచి వర్షంలో తడిపారు. పరికరం కుళ్లిపోవడానికి ఇదే కారణం" అని మరో యువకుడు పేర్కొన్నాడు.

**పట్టింపు లేని పంచాయతీ సిబ్బందిపై ప్రజా విమర్శలు**

పంచాయతీలో రోజువారీ కార్యకలాపాలు కూడా తరచూ ఆలస్యమవుతున్నాయని, ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వీటన్నిటిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

**గ్రామ పెద్దల డిమాండ్**

తుప్పు పట్టిన జేసీబీని వెంటనే రిపేర్ చేయాలి దాని సంరక్షణ బాధ్యతను పంచాయతీకి అధికారికంగా అప్పగించాలి నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై విచారణ జరపాలి నిలిచిపోయిన ప్రజా పనులు వెంటనే ప్రారంభించాలి

**జేసీబీ నష్టంపై అంచనా**

యాంత్రిక నిపుణుల అంచనా ప్రకారం, ఆరు నెలలుగా సూర్యపు ఎండ, భారీ వర్షాల ధాటికి తుప్పు పట్టిన ఈ కప్‌ను మళ్లీ వాడే స్థితికి తెచ్చేందుకు అధిక ఖర్చు అవుతుందని చెబుతున్నారు. కొత్తది కొనుగోలు చేయాలంటే సుమారు 2 నుండి 2.5 లక్షల వరకు అవుతుందని అంచనా.

**అధికారులు స్పందించాలి— స్థానికులు**

"గ్రామ ప్రజల నిధులతో, ప్రభుత్వ అభివృద్ధి నిధులతో తెచ్చిన పరికరాలను ఇలా నిర్లక్ష్యం చేయడం అనేది బాధ్యతారాహిత్యం. వెంటనే ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**సమస్య పై స్థాయి అధికారులకు చేరింది**

ఈ నిర్లక్ష్యం జిల్లా అధికారుల దృష్టికి త్వరలో తీసుకెళ్లనున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. "వెనువెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నివాసితులు దీక్షకు దిగతాం" అని హెచ్చరించారు.

# బీర్స ముండా స్ఫూర్తితో ఉద్యమించాలి

**తాడ్వాయి (నవంబర్ 15 డిడి 9వార్త) :-**



మండలంలోని కాల్వపల్లీ గ్రామంలో 150వ భగవాన్ బిర్స ముండా జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను గారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక మహనీయుడి 150వ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు మనం ఇక్కడ సమావేశమయ్యాము. ఆయనే గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, స్వాతంత్ర్య సమరయోధుడు, భగవాన్ బిర్సా ముండా. ప్రతి సంవత్సరం నవంబర్ 15న మనం జరుపుకునే ఈ బిర్సా ముండా జయంతిని భారత ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివస్ (గిరిజన గౌరవ దినోత్సవం) గా ప్రకటించి, గిరిజన సమాజం దేశానికి చేసిన గొప్ప సేవలను, త్యాగాలను స్మరించుకుంటోంది.

**బిర్సా ముండా ఎవరు....?**

బిర్సా ముండా 1875వ సంవత్సరం నవంబర్ 15న ప్రస్తుత జార్ఖండ్‌లోని ఉలిహతు గ్రామంలో జన్మించారు. ఆయన కేవలం 25 సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ, బ్రిటీష్ సామ్రాజ్య పాలనలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని, దోపిడీని ఎదిరించి ఉల్గులన్ (గొప్ప తిరుగుబాటు) అనే ఉద్యమానికి నాయకత్వం వహించి చిరస్మరణీయమైన చరిత్రను సృష్టించారు. గిరిజన సమాజం ఆయనను సాక్షాత్తు "ధర్తీ ఆబా" (భూమికి తండ్రి / భూమి దేవుడు) గా భావించి పూజించేది.

**బిర్సా ముండా పోరాటం**

బిర్సా ముండా పోరాటం మూడు ప్రధాన అంశాల చుట్టూ కేంద్రీకృతమై ఉంది:

- భూమి హక్కుల పరిరక్షణ: అటవీ సంపద, భూమిపై గిరిజనులకు ఉన్న హక్కులను బ్రిటీష్ పాలకులు, స్థానిక భూస్వాములు లాక్కోవడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం పోరాడారు.
- సాంస్కృతిక పరిరక్షణ: క్రైస్తవ మిషనరీల మత మార్పిడులు, గిరిజన సంస్కృతి పై జరుగుతున్న దాడిని ఎదుర్కొని, వారి ఆచారాలు, సంప్రదాయాలను కాపాడాలని ఉద్బోధించారు.
- సామాజిక సంస్కరణ: ఆయన కేవలం రాజకీయ నాయకుడిగానే కాక, సమాజంలో నెలకొన్న దురాచారాలకు వ్యతిరేకంగా, నైతిక విలువలతో కూడిన జీవనాన్ని ప్రోత్సహించారు.


**నేటి తరానికి స్ఫూర్తి**

బిర్సా ముండా జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి శిఖరం. ఆయన పోరాటం నుండి మనం నేర్చుకోవలసిన ముఖ్య విషయాలు:

- నిర్భీతి: అతి చిన్న వయసులోనే అపారమైన శక్తిగల బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి నిలబడటం ఆయన ధైర్యానికి నిదర్శనం.
- ప్రకృతి ప్రేమ: గిరిజన సమాజం ప్రకృతితో మమేకమై జీవిస్తుంది. ఈ ఆధునిక ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ ఆవశ్యకతను ఆయన జీవితం మనకు గుర్తు చేస్తుంది.
- ఐక్యత: గిరిజన తెగలన్నింటినీ ఏకం చేసి, తమ హక్కుల కోసం పోరాడేలా చేయడంలో ఆయన చూపిన నాయకత్వం, ఐక్యత యొక్క శక్తిని తెలియజేస్తుంది.

భగవాన్ బిర్సా ముండా మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో అడవి బిడ్డలు చేసిన త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం. ఆయన వారసత్వాన్ని మనం గౌరవించాలి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. ఈ జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా, బిర్సా ముండా చూపిన ధైర్యం, సత్యం, న్యాయం అనే మార్గంలో మనం కూడా నడుస్తామని ప్రతిన బూనుదాం.

ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్ కళాబృందం మధు గ్రామ పెద్దలు సిద్దబోయిన నరసింగరావు తేజమూర్తి కొప్పుల కృష్ణారావు యాలం రవి తిప్పనపల్లి అల్లెం రమేష్ ఎల్లాస్వామి మడప దేవయ్య యూత్ కుడుముల రాజు అల్లెం సతీష్ స్వామి సమ్మయ్య నరేష్ మహిళా సంఘాలు కొప్పుల స్వాతి హేమలత లు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానానికి లక్షా ఒక్క వేల పదహారు రూపాయల విరాళం

- **నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు**
- **భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన**

**భద్రాచలం, నవంబర్ 15 ( డిడి9 వార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో శనివారం స్వర్ణ తులసార్చన సేవ నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం గావించారు. అలాగే సికింద్రాబాద్‌కు చెందిన పున్నరూప భద్రాద్రి దేవస్థానం నిత్యన్నదానం నిమిత్తం రూ.1,01,116 విరాళంగా అందించారు.

# శతాధిక వృద్ధురాలు వరలక్ష్మి మృతి

**బోనకల్,నవంబర్ 15,(డిడి9 వార్త):**



మూడు దశాబ్దాలుగా మండల కేంద్రంలో హోటల్ వ్యాపారం నిర్వహించి,ప్రతి ఒక్కరు హోటల్ ముసలమ్మ అని పిలుచుకునే స్టేషన్ రావినూతల గ్రామానికి చెందిన అమరనేని వరలక్ష్మి (104) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది.మృతురాలికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు మనవళ్లు తొమ్మిది మంది మనవరాళ్లు ఎనిమిది మంది ముని మనవాళ్లు ఏడు గురు ముని మనవరాలు ఉన్నారు.వరలక్ష్మీ మృతదేహానికి పలువురు నివాళులర్పించి,వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో రావుట్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ షేక్ వజీర్,షేక్ మౌలాలి,గంగూరి రాఘవరావు,రాయపూడి శ్రీనివాసరావు,పల్లపోతుల గోపి,మండూరి వెంకన్న,తోట సామ్రాజ్యం తదితరులు ఉన్నారు.




# పరిస్థితులకనుగుణంగా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- **ప్రపంచ మధుమేహం పై ర్యాలీ ద్వారా అవగాహన**
- **వైద్య అధికారిణి వేముల స్రవంతి**


**బోనకల్,నవంబర్15,(డిడి9 వార్త):**

ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని మండల వైద్య అధికారిణి వేముల స్రవంతి అన్నారు.శనివారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ మధుమేహం పై అవగాహన కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. మధుమేహం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం,ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన రేపటి కోసంకలిసి కట్టుగా అవగాహన,కార్యాచరణతో మధుమేహాన్ని జయించుదాం"అన్న నినాదంతో మధుమేహ నియంత్రణ, నివారణ చికిత్సపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ పలు కార్యక్రమాలను చేపడుతుందన్నారు.జనాభా మొత్తం ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించేందుకు మధుమేహంపై సమగ్ర జాగ్రత్తలు,సరైన ఆహారపు అలవాట్లు, నియమిత వ్యాయామం, కాలానుగుణ ఆరోగ్య పరీక్షలు అత్యంత కీలకమన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ దావఖానాల్లో ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించబడుతున్నాయన్నారు. మధుమేహం నిర్ధారణ అయిన వారికి తగిన మందులు ఉచితంగా అందించబడతాయన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దానయ్య,శోభ,స్వర్ణ మార్త,సబ్ సెంటర్ వైద్యులు డాక్టర్ రవళి సింధు ప్రియాంక,ఏఎన్ఎమ్స్,ఆశా,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రాచలం ఫోటోగ్రఫీ దిగ్గజం , రారాజు షరీఫ్ కన్నుమూత

- **భద్రాద్రి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన కెమెరా యోధుడు అస్తమయం**
- **అనారోగ్యంతో హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచిన సీనియర్ ఫోటోగ్రాఫర్.**
- **భద్రాద్రి ఫోటోగ్రఫీ రంగానికి క తీరని లోటు.**



**భద్రాచలం, నవంబర్ 15 (డి డి9 వార్త)**

భద్రాచలం ఫోటోగ్రఫీ రంగానికి దశాబ్దాల పాటు వన్నె తెచ్చిన సీనియర్ ఫోటోగ్రాఫర్ షరీఫ్ (52) మరణం పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన ఆకస్మిక మృతి భద్రాచలం ఏజెన్సీకి, ముఖ్యంగా ఫోటోగ్రఫీ రంగానికి తీరని లోటుగా మారింది.

**అంతర్జాతీయ స్థాయిలో భద్రాచలం కీర్తి**

పలు దశాబ్దాలుగా ఫోటోగ్రఫీలో తనదైన ముద్ర వేసిన షరీఫ్, కేవలం చిత్రాలు తీయడానికే పరిమితం కాలేదు. తన కెమెరాను సామాజిక అస్త్రంగా వాడుతూ అనేక ప్రజా సమస్యలను, కష్టాల్లో ఉన్న కుటుంబాల కథనాలను వెలుగులోకి తెచ్చి ప్రజల మన్ననలు పొందారు. ఆయన లెన్స్‌లో బంధించిన చిత్రాలు భద్రాచలం ఆచారసంప్రదాయాలు, గిరిజన ప్రాంతాల జీవన వైవిధ్యం, విశిష్టతను ప్రతిబింబించాయి. ఈ ఛాయా చిత్రాల ద్వారానే భద్రాద్రి ఖ్యాతిని రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ స్థాయికి సైతం తీసుకెళ్లడంలో షరీఫ్ కీలకపాత్ర పోషించారు. ఆయన పనితనం, వృత్తిపట్ల నిబద్ధత యువ ఫోటోగ్రాఫర్లకు ఒక గొప్ప ప్రేరణగా నిలిచింది.

**కన్నీటి వీడ్కోలు పలికిన అన్ని వర్గాలు**

షరీఫ్ మృతి వార్త విని భద్రాచలం ఫోటోగ్రాఫర్ల సంఘం, పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయనను అనుసరించిన ఫోటోగ్రాఫర్లు సోషల్ మీడియా ద్వారా శ్రద్ధాంజలి ఘటించారు. మిత్రులు, సహచరులు, కుటుంబ సభ్యులు ఆయన సేవలను, మంచి మనసును స్మరించుకున్నారు. "సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే మనిషి. నవ్వుతూ అందరిని ఆప్యాయంగా పలకరించి, ఉల్లాసంగా ఉంచేవారు. ఆయనొక పర్ఫెక్ట్ ప్రొఫెషనల్, గొప్ప మనసున్న స్నేహితుడు," అంటూ కన్నీటి నివాళులర్పించారు. షరీఫ్ పార్థివ దేహాన్ని సందర్శనార్థం భద్రాచలంలోని ఆయన స్వగృహంలో ఉంచిన అనంతరం, అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులు విజయవాడకు తరలించారు.

# జిల్లా కలెక్టర్ ఎల్లారెడ్డిలో వరి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ

**ఎల్లారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :**



ఎల్లారెడ్డి మండలం గండిమాసన్‌పేట గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించి పర్యవేక్షించారు.కలెక్టర్ వెంట ఎల్లారెడ్డి డివిజన్ ఆర్డీఒ పార్థసింహ రెడ్డి, డి సి ఎస్ ఓ , డీసీఓ , డిఎంసీఎస్సీ , తహశీల్దార్ యెల్లారెడ్డి, ఎం ఏ ఒ , పర్యవేక్షణ అధికారి, AEO, పీఏసీఎస్ సొసైటీ యెల్లారెడ్డి చైర్మన్, సీఈఓ , రవాణా కాంట్రాక్టర్, సెంటర్ ఇన్‌చార్జ్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.ఈ సందర్శన జిల్లా కలెక్టర్ పంట తేమ శాతంను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను, సూచనలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభ్రం చేసిన ధాన్యాన్ని మాత్రమే పిపిసి లో స్వీకరించాలన్నారు.సేకరించిన ధాన్యాన్ని ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లులకు సమయానికి రవాణా చేయాలని,టాబ్ ఎంట్రీలు పిపిసి వారీగా సక్రమంగా నమోదు కావాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు పనిచేయాలని సూచించారు.

**అలాగే రైతుల కోసం ముఖ్య సూచనలు:**

పిపిసి కి వరి తీసుకురాకముందు తప్పనిసరిగా శుభ్రం చేయాలి పదిహేడు శాతం లోపు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలి.తూకం వేయించే ముందు పంట తేమను పరిశీలించుకోవాలి.నాణ్యమైన ధాన్య సేకరణ, వ్యవస్థ పారదర్శకత బలోపేతం కోసం పీఏసీఎస్ సొసైటీ యెల్లారెడ్డి సిఐఓ మరియు సెంటర్ ఇన్‌చార్జ్‌లకు కలెక్టర్ స్పష్టమైన సూచనలు చేశారు.

# నిజాంసాగర్ ఐకెపి పిపిసి, పిఎసిఎస్ పరిశీలన

- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :**

శనివారం నిజాంసాగర్ మండలంలోని ఐకెపి పిపిసి, పిఎసిఎస్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ, మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు తనిఖీ చేయబడ్డాయి. కలెక్టర్ పరిశీలనలో, పిఎసిఎస్ ఆచ్చంపేట్ పరిధిలోని వెల్గనూర్ పిపిసిలో ట్యాబ్ ఎంట్రీ 100% పూర్తి చేయాలని ముఖ్యంగా సూచించారు. పంచాయితి కార్యదర్శి ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టి, త్వరగా కాంటైన బస్తాలను లోకల్ యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అలాగే, అలాట్మెంట్ చేసిన రైస్ మిల్లకు లారీలను సమయానికి పంపేలా తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, DM, DCSO, తహసిల్దార్, AR క్లస్టర్ మానిటరింగ్ అధికారి,పిఎసిఎస్ సంఘ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.కలెక్టర్ సూచనలతో పిపిసి,పిఎసిఎస్ కేంద్రాల్లో తగిన చర్యలు వెంటనే చేపట్టబడతాయని అధికారులు తెలిపారు.







# గిరిజన వీరుడు బిర్సా ముండా స్ఫూర్తి

- గిరిజన హక్కుల పోరాటానికి శాశ్వత దిక్సూచి -- మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్
- రాష్ట్రంలో గిరిజన విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత






**భద్రాచలం ,నవంబర్ 15 డిడి9 వార్త**

ఆదివాసీ స్వేచ్ఛా హక్కుల స్ఫూర్తి ప్రదాయకుడు బిర్సా ముండా ప్రతి గిరిజనునిలో స్వాభిమానం, ఐక్యత, హక్కుల కోసం పోరాడే శక్తిని నింపిన మహనీయుడని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు మరియు లింగమార్పిడి సాధికారత శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక గిరిజన భవనంలో నిర్వహించిన జెన్ జాతీయ గౌరవ దివస్ మరియు బిర్సా ముండా 150వ జయంతి రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రారంభంగా జ్యోతి ప్రజ్వలనం చేసి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, 1875 నవంబర్ 15న జార్ఖండ్‌లోని ఉలిహాతు గ్రామంలో జన్మించిన బిర్సా ముండా చిన్న వయసులోనే అసాధారణ నాయకత్వ లక్షణాలు ప్రదర్శించారని అన్నారు. గిరిజనులు ఆయనను 'ధర్తి అబ్బా'గా గౌరవించారని, భూమి హక్కులు, సంస్కృతి, స్వేచ్ఛ కోసం నడిపిన "ఉలుగులాన్" పోరాటం బ్రిటిష్ వలస పాలనను కుదిపేసిందని గుర్తుచేశారు. అరణ్యాల పరిజ్ఞానాన్ని ఆయుధంగా మార్చి ప్రజల ఐక్య శక్తితో వలస పాలన ఎదుట నిలబెట్టిన బిర్సా వ్యూహాలు నేటికీ స్వదేశీ హక్కుల ఉద్యమాలకు మార్గదర్శకమని అన్నారు.

బ్రిటిష్ అధికారులు 1900లో అరెస్టు చేసిన బిర్సా ముండా రాంచి జైలులో 25 ఏళ్ల వయసులోనే అమరుడైపోయినా, ఆయన పోరాట స్ఫూర్తి శాశ్వతమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని జన జాతీయ గౌరవ దివస్‌గా ప్రకటించడం మహనీయుడి చరిత్ర పోరాటానికి ఇచ్చిన అత్యున్నత గౌరవమని అన్నారు. బిర్సా ముండా ఆత్మస్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని మంత్రి వివరించారు. రాష్ట్రంలో 2145 గిరిజన విద్యాసంస్థల్లో 1.5 లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, పదవ తరగతి ఫలితాల్లో 95.66 శాతం, 275 పాఠశాలల్లో 100 శాతం రిజల్ట్, ఎంఆర్ఎస్ పాఠశాలల్లో 99.92 శాతం ఫలితాలతో జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించామని తెలిపారు. జేఈఈ, నీట్, ఐఐఐటీ, క్లాట్, ఎన్‌డీఏ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో గిరిజన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.

1.31 లక్షల విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్నామని, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా 400 మంది గిరిజన విద్యార్థులకు విదేశీ విద్యకు తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 39,470 కుటుంబాలకు మద్దతు అందించినట్లు వివరించారు. 332 గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీ కోసం 1198 రోడ్ల నిర్మాణంలో 2107 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టామని, 3043 విద్యా మౌలిక వసతుల పనులను చేపట్టినట్లు తెలిపారు. ట్రైకార్ ద్వారా నిరుద్యోగ గిరిజనుల అభ్యున్నతికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఐఎస్బీతో కలిసి ఎస్టీ ఇంటర్‌ప్రెన్యూర్షిప్ మరియు ఇన్నోవేషన్ కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. 6.7 లక్షల ఎకరాలకు పోడు హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, జోడేఘాట్, మేడారం, భద్రాచలం వంటి గిరిజన సంస్కృతి కేంద్రాల్లో మ్యూజియంల అభివృద్ధి చేపట్టినట్లు వెల్లడించారు.

పీవీటీజీ గిరిజనులకు పీఎం జన్మన్ పథకం క్రింద ఆధార్, బ్యాంక్ అకౌంట్‌లు, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. దూర ప్రాంతాలకు అవసరమైన ఆరోగ్య సదుపాయాలు వేగంగా అందుబాటులోకి తెస్తున్నామని, ప్రతి గిరిజన కుటుంబం భద్రంగా, గౌరవంతో, అభివృద్ధి అవకాశాలతో ముందుకు సాగడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం జేఈఈ, నీట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ-విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి అభినందించారు.

కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టీసీఆర్‌టీఐ డైరెక్టర్ సముజ్వాల, అసిస్టెంట్ డైరెక్టర్ పివి పద్మ, జిఎం శంకరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరవ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులపై మహాలక్ష్మి పథకం భారం

- ఆర్టీసీ ఉద్యోగులపై పెరుగుతున్న అధిక పనిభారం
- భద్రాచలం డిపోలో గత పది నెలల్లో 30 మందికి అస్వస్థత
- ఇటీవల ముగ్గురికి గుండెపోటు, ఒకరి మృతి
- అర్ధరాత్రి 12 గంటల వరకూ మహిళ ఉద్యోగులకు విధి నిర్వహణ?

**భద్రాచలం, నవంబర్ 15 డిడి9 వార్త**

మహాలక్ష్మి పథకం ఆర్టీసీ ఉద్యోగుల బ్రతుకు చిత్రాన్నే మార్చివేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు పెరుగుతున్న పనిభారంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రయాణీకుల రద్దీతో బస్సులు మొరాయించడం, టైర్లు పంచర అవడం, ఓవర్ లోడుతో సమస్యలు ఏర్పడటంతో పాటు కీలక మార్గాల్లో రద్దీకి అనుగుణంగా బస్సులు తిప్పపోవడంతో ఉన్న బస్సులనే అదనంగా తిప్పుతుండటంతో ఉద్యోగుల పై భారం రోజు రోజుకు పెరిగిపోతోంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం మార్గాల్లో మూడు మస్టర్ల విధానం తొలగించడంతో పని భారం పెరిగి వారి ఆరోగ్యంపై పడుతోందని ఆందోళన చెందుతున్నారు. గడిచిన పది నెలల కాలంలో భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలో 30 మంది ఉద్యోగులు అస్వస్థతకు గురికాగా, ఇటీవల ముగ్గురు ఉద్యోగులకు గుండెపోటుకు సైతం గురవగా అందులో ఒకరు మృతి చెందగా, మరొకరు హైదరాబాద్‌లో చికిత్స తీసుకున్నారు. ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు నిర్వహణలో భాగంగా భద్రాచలం డిపో నుంచి ఇతర డిపోలకు వెళ్లిన క్రమంలో అక్కడ డిపోలు ఇస్తున్న విశ్రాంతి గదుల్లో మౌళిక సదుపా యాలు పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల కూడా పలువురు ఉద్యోగులు అనారోగ్యం పాలవుతున్నట్లు తెలుస్తోంది.

**ఉన్నతాధికారులిచ్చిన హామీ అటకెక్కిందా?**

భద్రాచలం ఆర్టీసీ డిపోకు చెందిన టిమ్స్ డ్రైవర్లు తమకు మూడు మస్టర్లు ఇవ్వాలని, లేనిప క్షంలో అదనపు డ్రైవరును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టిమ్స్ డ్రైవర్ల ప్రతినిధులతో ఖమ్మం, కరీంనగర్ కు చెందిన ఆర్టీసీ ఉన్నతాధికారులు ఖమ్మంలో చర్చలు నిర్వహించి, మూడు మస్టర్లు ఇస్తామని, మూడు సర్వీసులు పునరుద్ధరిస్తామన్నారు. ఆ తర్వాత మరో నాలుగు సర్వీసులు కూడా ఇస్తామని వారికి హామీ ఇచ్చిన ట్లు ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ హామీ ఇచ్చి రెండు నెలలు దాటినా అమలు కాకపోవడంతో ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ అటకెక్కిందా అన్న అనుమానాలు వారిలో వ్యక్తమవుతున్నాయి.




**మహిళా ఉద్యోగులకు తప్పని అవస్థలు**

ఆర్టీసీలో మహిళా ఉద్యోగులకు సైతం అవస్థలు తప్పడం లేదనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తు న్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో మహిళలు 8.30 గంటలకే తమ విధులు పూర్తి చేసి ఇంటికి వెళ్లేలా ఉండేదని ఉద్యోగులు పేర్కొం టున్నారు. కాగా ఇటీవల కాలంలో అర్ధరాత్రి 12 గంటల వరకు మహిళా ఉద్యోగులు విధులు నిర్వ హిస్తున్న పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలో సమస్యలను పరిష్కరించేలా సత్వ రమే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరుతున్నారు.

# గిరిజన, ఎస్సీ వెల్ఫేర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

- **మౌలిక వసతులు, వైద్య శిబిరాలకు నిధుల హామీ**
- **భద్రాచలంలో ఐటీడీఏ సమీక్షా సమావేశం -- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక ఆదేశాలు**




**భద్రాచలం, నవంబర్ 15 (డిడి9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన, ఎస్సీ వెల్ఫేర్, గురుకుల, మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. అధికారులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల మానసిక స్థితిగతులను గమనించాలని ఆదేశించారు. శనివారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ద్వారా అమలు అవుతున్న వివిధ సంక్షేమ పథకాలపై జిల్లా, యూనిటీ అధికారులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ప్రతి సంస్థలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, విద్యా పరంగా ఎన్ని నిధులైనా కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

"ప్రతి ఇన్స్టిట్యూషన్‌లో సమస్యలు లేకుండా చూస్తాం. విద్యాభివృద్ధికి నిధుల కొరత ఉండదు." మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

**ప్రతి 15 రోజులకు ఒకసారి విజిట్ తప్పనిసరి**

జెసి, ఆర్డీవో స్థాయి అధికారి నుండి ప్రతి ఒక్కరూ 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని పాఠశాలలను సందర్శించాలని, పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను, వారి సమస్యలను తెలుసుకోవాలని మంత్రి ఆదేశించారు. అంతేకాక, ప్రతి ఇన్స్టిట్యూషన్‌లో మెడికల్ క్యాంపులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఐటీడీఏలకు రావలసిన అన్ని శాఖల గ్రాంట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల కొరత, గిరిజన గ్రామాలలో రోడ్ల సమస్యలు, అన్ని పాఠశాలల్లో పక్కా భవనాల సమస్యలు వంటి వాటిని త్వరలో పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు.అంతకుముందు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో ఐటీడీఏ పీవో బి రాహుల్ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, స్కిల్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్, మ్యూజియం అభివృద్ధి, ఫారెస్ట్ పోడు భూముల సమస్యలు, ఇంజనీరింగ్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు నెలకొన్న సమస్యల గురించి మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రాం సహాయం రెడ్డి, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ రెడ్డి, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## యువత విద్యను మెరుగుపరుచుకునే సదస్సు

**వాజేడు,నవంబరు 15( (డిడి9 వార్త ):**



వాజేడు మండల కేంద్రం లో వాజేడు గ్రామం లో వాజేడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో యువత విద్యను మెరుగుపరుచుకునే అవకాశాల గురించి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ లూర్థు రాజు గారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. విద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమం తప్పకుండా ప్రతిరోజు స్కూలుకు రావాలని చదువు పట్ల శ్రద్ధ కలిగి మంచిగా చదువుకోవాలని తెలియ చేశారు. ప్రతి విద్యార్థికి జీవితం లో లక్ష్యం ఉండాలని అది సాధించే వరకు పట్టుదలతో ఉండాలని తెలియ చేశారు. అలానే యువత మొబైల్ ఫోన్ లకు దూరం గా ఉండాలని మంచిగా చదువుకుని అందరూ మంచి స్థాయి లో ఉండాలని తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్కూలు ,విద్యార్థులు తొంబై మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ వెంకటాపురం కోఆర్డినేటర్ జి హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ భాస్కర్ , రమాదేవి, స్వరూప , ప్రసాద్ పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డికి ఘన సన్మానం

**నిజామాబాద్, నవంబర్ 15 (డీడీ9 వార్త) :**

బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను నిజామాబాద్ లోని పలు దళిత సంఘాల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎస్.కోటేశ్వర్, జేఏసీ జిల్లా కన్వీనర్ గంగాధర్, ఎస్సీఆర్పీ సొసైటీ జిల్లా అధ్యక్షులు కె .వినోద్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాములు, ఆ సంఘం సలహాదారులు ఏవో గంగాధర్, పోచంపాడు మాజీ సర్పంచ్ రమేష్, సాయిలు, గంగాధర్ తదితరులు ఉన్నారు.





## సుల్తాన్ నగర్‌లో "ఇందిరమ్మ ఇళ్లు" నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు

**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :**

శనివారం నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్‌లో ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు కేటాయించిన "ఇందిరమ్మ ఇళ్లు" నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.కలెక్టర్ సుల్తాన్ నగర్‌లోని లబ్ధిదారుల ఇళ్లను వ్యక్తిగతంగా సందర్శించి, నిర్మాణాల ప్రగతి, సకాలంలో బిల్లుల అందుబాటులో ఉండటం, ఇసుక వంటి నిర్మాణ సామగ్రి లభ్యత, మొత్తం ఖర్చుల వివరాలను తెలుసుకున్నారు. అలాగే, ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఎంపిడిఓ, MRO, MPO, పంచాయతీ కార్యదర్శి, DE హౌసింగ్, AEE, AE హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

